





ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్

డ్రైవర్ ముందుచూపుతో తప్పిన ప్రమాదం

ఎదురు వాహనాలపైకి దూసుకెళ్తుండగా పక్కకు మళ్లించిన డ్రైవర్

కార్ల షోరూమ్‌లోకి వెళ్లి ఆగిన బస్సు

పలువురికి గాయాలు.. ప్రసాదంపాడు వద్ద ఘటన

ప్రసాదంపాడు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సు నడపడంతో ఎంతోమంది ప్రాణాలు నిలిచాయి. నిత్యం రద్దీగా ఉండే ఏలూరు వెళ్లే జాతీయ రహదారిలో ప్రసాదంపాడు వద్ద శుక్రవారం విజయవాడ నుంచి హనుమాన్ జంక్షన్ వెళ్తున్న మెట్రో ఎక్స్‌ప్రెస్ 252బీ బస్సు అదుపుతప్పింది. ఈ ఘటనలో మూడు కార్లు, ఓ ద్విచక్రవాహనం దెబ్బతిన్నాయి. ఇద్దరు వ్యక్తులు, ముగ్గురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు.

బ్రేక్ ఫెయిల్ కావడం వల్లే..

డ్రైవర్ శ్యామ్‌ప్రసాదరావు కథనం మేరకు.. 'ప్రసాదంపాడు ఏపీ సీడ్స్ వద్ద ఉన్న బస్టాప్ నుంచి ప్రయాణికులను ఎక్కించుకున్నాను. నేను నడుపుతున్న బస్సు ఎదురుగా ద్విచక్ర వాహనాలు, కార్లు ఉన్నాయి. అదే సమయంలో స్కోడా షోరూమ్ ఎదురుగా ఉన్న యూటర్న్ వద్ద మూడు కార్లు వెళ్తున్నాయి. ఎడమ పక్కన మార్జిన్ వద్ద బస్సును నడుపుతున్నాను. యూటర్న్ వద్ద బ్రేక్ వేయాల్సి వచ్చింది. బ్రేక్ వేయడానికి ప్రయత్నించినా అవ్వలేదు. బ్రేక్ ఫెయిల్ అయినట్టు తెలిసింది. దీంతో బస్సు నిలపడం కష్టమని భావించాను. ముందుకెళ్తే చాలామంది చనిపోయే అవకాశముంది. దీంతో బస్సును ఆపడానికి ఫుట్‌పాత్‌వైపు మళ్లించాను. బస్సు కంట్రోల్ కాకపోవడంతో ఎదురుగా ఉన్న స్కోడా షోరూమ్ గ్రిల్‌ను ఢీకొట్టింది. అక్కడితో ఆగకుండా వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని, షోరూమ్‌లో పార్కింగ్ చేసిన కార్లపైకి వెళ్లి ఆగింది.' అని చెప్పారు. కాగా, ఈ ప్రమాదంలో గాయపడిన వారిని పటమట పోలీసులు కొత్త ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో జాతీయ రహదారిపై పది నిమిషాల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పటమట, నాల్గో ట్రాఫిక్ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట పోలీసులు తెలిపారు.

తీరంలో.. యువ కెరటం

తీరంలో యువకెరటాలు ఎగసిపడ్డాయి. మచిలీపట్నంలోని హిందూ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన 'యువ కెరటాలు-2025' కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. సంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో పాటు గజల్ శ్రీనివాస్ గానం, 10 వేల పైబడి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

6లో

బుడమేరు ప్రక్షాళనకు కసరత్తు

బెజవాడలోకి వరద ప్రవేశించకుండా ప్రత్యేక ప్రణాళికలు

- ఫిబ్రవరి నుంచి అభివృద్ధి పనులు ప్రారంభం
- కేంద్ర ప్రభుత్వ సహకారం కోసం ప్రయత్నాలు

ఇప్పటికే పలుమార్లు సమీక్షలు నిర్వహించిన మంత్రులు

- తాజా సమీక్షలో కూడా కీలక నిర్ణయాలు
- 18న తుది సమీక్ష.. అనంతరం సీఎంకు నివేదిక

బెజవాడ నగరాన్ని భయాందోళనలోకి నెట్టిన బుడమేరు ప్రక్షాళనకు అడుగులు పడుతున్నాయి. వర్షాలు ఎక్కువగా కురిసినా, వరద ప్రవాహం పెరిగినా ఎక్కడా, ఏ అడ్డూ లేకుండా సాఫీగా సాగిపోయేలా చేసేందుకు అన్ని కసరత్తులు చేస్తున్నారు. ఈ విషయాలపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు నిర్వహించిన మంత్రులు నిమ్మల, నారాయణ.. త్వరలో మరో సమావేశం నిర్వహించి ప్రణాళికలను సీఎంకు వివరించనున్నారు.

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : విజయవాడ నగరంలో గత సెప్టెంబరులో విధ్వంసం సృష్టించిన బుడమేరు వరద నియంత్రణపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. బుడమేరు ప్రక్షాళనకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. తాజాగా నగరంలోని ఇరిగేషన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంత్రులు రామానాయుడు, నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ నెల 18న మరోసారి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను మిగతా 6లో..



బుడమేరు ప్రక్షాళనపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రులు నిమ్మల రామానాయుడు, నారాయణ

ఏం చేయనున్నారు..?

- బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యం 17,500 క్యూసెక్కులు. ఈ కారణంతో పాటు కట్టలు బలహీనంగా ఉండటం వల్ల సెప్టెంబరు వరదలకు బుడమేరుకు గండ్లు పడి విజయవాడను ముంచేసింది. కాల్వ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కులకు పెంచేలా నివేదిక సిద్ధం చేస్తున్నారు. బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతో పాటు 40 వేల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా కట్టలను పటిష్ఠపరచాలని నిర్ణయించారు.
- బుడమేరు డైవర్షన్ చానల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా 2014-19లో రూ.464 కోట్లతో పనులు ప్రారంభించి 80 శాతం పూర్తిచేశారు. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు.
- వెలగలేరు రెగ్యులేటర్ నుంచి కొల్లేరు వరకు ఓల్డ్ చానల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. బుడమేరు చానల్‌కు సమాంతరంగా ఓల్డ్ చానల్‌ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయనున్నారు.
- ఎనికేపాడు యూటీ నుంచి కొల్లేరు వరకు వెళ్లే చానల్ విస్తరణ పనులను 2014-19 మధ్య కాలంలో చేపట్టగా, ఆ పనులు ప్రారంభమే కాలేదు. ఈ పనులను పూర్తిచేయనున్నారు.
- కొల్లేరు నుంచి వరద నీరు సముద్రంలో కలవడానికి పలు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. వరద నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్రానికి వెళ్లేలా ఉప్పుటేరును అభివృద్ధి చేయనున్నారు.

మల్లవల్లి పారిశ్రామికవాడలో పోలీస్ పహారా

భారీగా మోహరించిన రెవెన్యూ, పోలీసులు

పారిశ్రామికవాడలోని భూమి స్వాధీనం

- బందోబస్తు నడుమ అభివృద్ధి పనులు
- 17మందికి పైగా రైతులు గృహ నిర్బంధం
- మల్లవల్లిలో 144 సెక్షన్ విధింపు
- నష్టపరిహారం ఇవ్వకుండా ఇదేం చర్య : రైతులు



మల్లవల్లి పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన గ్రీన్‌ఫీల్డ్ రహదారిపై పోలీసుల బందోబస్తు (ఇన్‌సెట్‌లో) పారిశ్రామికవాడ భూముల్లో అభివృద్ధి పనులు

హనుమాన్ జంక్షన్ రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మల్లవల్లి పారిశ్రామికవాడ వద్ద శుక్రవారం పోలీసులు, రెవెన్యూ అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పారిశ్రామికవాడను అభివృద్ధి చేసేందుకు అడ్డుగా ఉండి, అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఏపీఐఐసీకి అప్పగించేందుకు భారీగా మిగతా 6లో..

హైందవ శంఖారావాన్ని పురస్కరించుకుని

రేపు ట్రాఫిక్ మళ్లింపు

పోలీసు అధికారులకు సూచనలు

6లో

APSRTC
పల్లె వెలుగు
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1) Proposed shifting of Bus Depot Gate, Razole, Dr. B.R.A. Konaseema District. 2) Renovation of Toilets in Bus Station at Palakollu, W.G. District. 3) Improvements to Inspection Pit in the Garage at Bus Depot b Avanigadda, Krishna District. 4) Improvements to existing Inspection Pits in Bus Depot at Kandukuru, SPSR Nellore District(2nd Call). For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 10.01.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 20.01.2025, 4.00 PM. Further details: Ph. Nos: 9704544452/9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT No.11/CCE/APSRTC/2024-25, Dt.02.01.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

కూచిపూడి, అమరావతి వైభవం చాటేలా..

ఎయిర్‌పోర్టు కొత్త బిల్డింగ్

జూన్ నెలాఖరుకు పూర్తిచేయాలని సీఎం ఆదేశం

పనులను పరిశీలించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



8లో

పుస్త'కమ్'

పుస్తక మహోత్సవానికి పెరుగుతున్న రద్దీ



6లో

SANTOOR
సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి
ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-
తేది : 05-01-2025 ఉదయం 9 గంటలకు
ముగ్గుల పోటీ జరిగే కేంద్రం :
హిందూకళాశాల ప్రాంగణం, మచిలీపట్నం
స్పాన్సర్డ్ బై :
కొల్లు ఫౌండేషన్, మచిలీపట్నం
రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
99854 11623, 98660 38608
నిబంధనలు - మహిళలు మాత్రమే పాల్గొనాలి ■ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి ■ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి ■ ముగ్గు, రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి ■ ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు.
యవ్వనపు చర్మ రహస్యం





Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా
ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia
TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675
Gardening Partner
ఎటువంటి పంటలకైనా
క్రాఫ్ట్ వారి
పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారంభోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✓ సేంద్రీయ వ్యవసాయం ✓ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✓ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✓ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148





పుస్తక మహోత్సవానికి సందర్శకుల తాకిడి

ఆంగ్లంపై మక్కువ!

పుస్తక మహోత్సవంలో కొత్త ఒరవడి

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న 35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో ఈ ఏడాది కొత్త ఒరవడి కనిపిస్తోంది. పాఠకుల్లో ఎక్కువమంది ఇంగ్లీషు పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. పెద్దలు, చిన్న పిల్లలు తెలుగు పుస్తకాల కంటే ఇంగ్లీషు పుస్తకాలనే కొనుగోలు చేస్తున్నారని ప్రచురణకర్తలు చెబుతున్నారు. పుస్తక మహోత్సవానికి తల్లిదండ్రులు పిల్లలను తీసుకు వస్తున్నారు. ఎక్కువ మంది పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో విద్యాభ్యాసం సాగిస్తున్నందున తల్లిదండ్రులు ఇంగ్లీష్ పుస్తకాలను కొనిస్తున్నారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, డిప్లమో కోర్సులు చేస్తున్న విద్యార్థులు ఈ పుస్తకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలే కాకుండా ఇంగ్లీష్ వివిధ ప్రముఖులు రాసిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. సాహిత్య పుస్తకాలను చదివే అభిలాష ఉన్న వాళ్లు ఆంగ్ల సాహిత్య పుస్తకాలను తీసుకుంటున్నారు. కొన్ని విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు పుస్తక మహోత్సవంలో కొనుగోలు చేయాల్సిన పుస్తకాల పేర్లను రాసి ఇస్తున్నారు. తల్లిదండ్రులకు చెప్పి ఆ పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన మహిళలు, యువతులు సైతం ఇంగ్లీషు పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారని ప్రచురణకర్తలు చెబుతున్నారు. ఇప్పటి వరకు పుస్తక మహోత్సవాల్లో ఇలాంటి ఒరవడి కనిపించలేదని స్పష్టం చేస్తున్నారు.

ఆధ్యాత్మికంపై ఆసక్తి

- రాజశేఖరరెడ్డి, మంగళగిరి



నాకు భగవద్గీత అంటే చాలా ఇష్టం. ఇప్పటి వరకు అనేకసార్లు ఈ పుస్తకాన్ని చదివాను. ఇందులో మంచి, చెడుల గురించి వివరిస్తూ.. ఏ సమయంలో మనం ఎలా నడుచుకోవాలో బోధిస్తుంది. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నా. ఐదో తరగతి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకున్నాను. ఇప్పటి వరకు 50 పుస్తకాలు చదివాను. వివేకానంద గురించి రాసిన 'మేలుకో నేస్తం' పుస్తకం నా తొలి పుస్తకం. ఆధ్యాత్మిక పుస్తకాలు చదవడానికి ఎక్కువ ఇష్టపడతా. మా స్కూల్‌లో వారానికి ఒకసారి లైబ్రరీ పీరియడ్ ఉంటుంది. ఇందులో తెలుగుతోపాటు హిందీ, ఇంగ్లీష్ కథల పుస్తకాలను చదివిస్తారు.



శర్మ శతకం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న గుమ్మా సాంబశివరావు, చలపాక ప్రకాష్ తదితరులు

శర్మ శతకం గ్రంథావిష్కరణ

విజయవాడ కల్చరల్ : సామాజిక, సమకాలీన, రాజకీయ అంశాలను స్పృశిస్తూ కవి, రచయిత శర్మ సీహెచ్, రాసిన శర్మ శతకము పద్య సంపుటి శుక్రవారం ఆవిష్కృతమైంది. పుస్తక ప్రదర్శనలో భాగంగా శుక్రవారం రైటర్స్ స్టాల్‌లో సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శర్మ రాసిన పద్యాలు సమాజానికి ఉపకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రచయిత శర్మ సీహెచ్, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు చిల్లర భవానీదేవి, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, 64 కళలు డాట్‌కామ్ ఎడిటర్ కళాసాగర్ పాల్గొన్నారు.

నేటికీ మార్గదర్శకం.. నార్ల చిరంజీవి సాహిత్యం

నేటి బాలలే రేపటి నాయకులని గుర్తించి, వారి హృదయాలను అభ్యుదయ భావాలతో నింపేందుకు అప్రతిహత కృషి చేసిన సాహిత్యవేత్త నార్ల చిరంజీవి అని ప్రముఖ కవి, విమర్శకుడు సీతారాం అన్నారు. రామోజీరావు సాహిత్య వేదికపై నిర్వహించిన నార్ల చిరంజీవి శతజయంతి సభలో ఆయన ప్రసంగించారు. నార్ల చిరంజీవి 70 సంవత్సరాల క్రితం రాసిన 'తెలుగుపూలు' పుస్తకం నేటికీ బాలలకూ, తల్లిదండ్రులకూ, ఉపాధ్యాయులకూ మార్గదర్శకంగా వుందని సీతారాం తెలిపారు. అయితే నార్ల చిరంజీవి సేవలు కేవలం బాలసాహిత్యానికే పరిమితం కాలేదని, ఆయన రచనలు అభ్యుదయ భావాలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో కూడా ప్రధాన పాత్ర పోషించాయని అన్నారు. నార్ల చిరంజీవి సామ్యవాద భావాలను హింసలేకుండా పిల్లలకు కథల ద్వారా అందించిన ఘనత కలిగిన వ్యక్తి అని ఆకాశవాణి పూర్వ సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి పేర్కొన్నారు. ఆయన కథలు సమాజానికి ఆచరణ సాధ్యమైన మార్గాలను సూచించాయని చెప్పారు. కార్యక్రమంలో శ్రీశ్రీ పబ్లిషర్స్ అధినేత విశ్వేశ్వరరావు, సాహితీ మిత్రులు, సంస్థ నిర్వాహకులు, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.




దేశానికే గర్వకారణం రతన్ టాటా

- ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ

దేశాభివృద్ధిలో పరిశ్రమల పాత్రను గుర్తించి దానిని సమాజం, ప్రభుత్వం అంగీకరించే స్థాయికి చేర్చిన విశిష్ట పారిశ్రామికవేత్త రతన్ టాటా అని ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా రతన్ టాటా ప్రతిభా వేదికపై నిర్వహించిన ప్రత్యేక సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. రతన్ టాటా నడిచే మార్గం ఇతర పారిశ్రామికవేత్తలకు ఆదర్శమని, ఆయన పరిశ్రమల అభివృద్ధికి మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం చేసిన కృషి ప్రశంసనీయమని రామకృష్ణ పేర్కొన్నారు. పారిశ్రామికరంగంలో దీర్ఘకాలిక విజయాలు సాధించాలంటే సామాజిక బాధ్యతలు నిర్వర్తించాలి. ఈ సూత్రాన్ని రతన్ టాటా తమ జీవితంతో నిరూపించారు అని అన్నారు. రతన్ టాటా వంటి వ్యక్తులు పరిశ్రమల ప్రాధాన్యాన్ని మాత్రమే కాకుండా, వారి సామాజిక బాధ్యతను కూడా అందరికీ గుర్తుచేశారని అభిప్రాయపడ్డారు. ఇది సమాజ, అభివృద్ధికి మార్గదర్శకమని చెప్పడంలో సందేహం లేదన్నారు.

సరిహద్దుల్లో సాహసవీరులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్)



భారతదేశానికి, పాకిస్థాన్‌కు మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి రేయింబవళ్లు సైనికుల పహారా. చలిపులి వణికిస్తున్నా, వర్షం తడిపి ముద్ద చేస్తున్నా అనుక్షణం అప్రమత్తంగా ఉండే నిలువెత్తు సింహాలు మన జవాన్లు. సరిహద్దుల్లో ప్రతికూలం వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుంటుంది. ఒకవైపు మంచుతో కప్పబడి ఉంటే.. మరో చోట ఎండలు మండిపోతాయి. మంచు తెరల వెనక ఉగ్రమూకల అరాచకాలు నిత్యం వేడిని రగిలిస్తూనే ఉంటాయి. సరిహద్దుల్లో పరిస్థితులు, జవాన్లు పడుతున్న కష్టాలు, ఆపరేషన్ల సమయంలో ఎదురయ్యే సవాళ్ల ఇటువంటి విషయాలను 'భారత సైనికుల వీరగాథలు' పుస్తకం తెలియజేస్తుంది. మాజీ లెఫ్టినెంట్ జనరల్ సతీష్ దువా ఈ పుస్తకాన్ని రాశారు. ఎల్‌ఓసీ వద్ద సర్జికల్ స్ట్రయిక్స్ ముందుండి నడిపించడం, ఎల్‌ఓసీ వద్ద సైనికుల జీవితం, నేనూ నా హెల్మెట్, మృత్యువుకు అతి దగ్గరగా.., గ్రామంలో ఒక మహిళ, సైనికుడికి ఫోన్ చేయకండి, ఒక హీరో కథ, విషాద వార్త వంటి అంశాలతో సరిహద్దుల్లో ఉన్న పరిస్థితులకు ఆయన అక్షరరూపం ఇచ్చారు. పుస్తక మహోత్సవంలో స్టాల్ నంబరు 157 అజు పబ్లికేషన్స్‌లో ఈ పుస్తకం అందుబాటులో ఉంది.

కవలపూడి కథలకు కాంప్లిమెంట్స్

పుస్తకప్రియులు పుస్తకాలను చదివే సమయంలో ఎంతవరకు చదివారో గుర్తుకోసం ఆ పేజీల వద్ద కాగితాలను పెడతారు. లేకపోతే చదివిన పేజీని మడతపెడతారు. దీన్ని బుక్‌మార్క్‌గా వ్యవహరిస్తారు. ఈసారి పుస్తకమహోత్సవంలో కొత్తగా ఈ బుక్‌మార్క్‌లను కానుకలుగా ఇస్తున్నారు. కొంతమంది రచయితలు రాసిన పుస్తకలను కొనుగోలు చేసిన వారికి ఈ బుక్ మార్క్‌లను ఉచితంగా ఇస్తున్నారు. వాటిపై ఆ రచయితలు రాసిన పుస్తకాల పేర్లను, చిత్రాలను ముద్రించారు.





బహిరంగ సభలో ప్రసంగిస్తున్న వి.శ్రీనివాసరావు

విభజన హామీలు మరిచిన మోదీ!

» సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఎద్దేవా

తిరువూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : రెండు తెలుగురాష్ట్రాలు తనకు రెండు కళ్లు అని కపట ప్రేమ కురిపించిన ప్రధాని మోదీ విభజన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, అధికారాన్ని కాపాడుకునేందుకు, ప్రజల్లో మతతత్వాన్ని పెంచేకుట్రకు బీజేపీ పూనుకుందని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఎం 25వ జిల్లా మహాసభలు పురస్కరించుకొని, స్థానిక ఫ్యాక్టరీ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవం నినాదాన్ని, రాష్ట్ర పాలకులు ఢిల్లీలో తాకట్టుపెట్టారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల సంక్షేమమే లక్ష్యంగా పాలనసాగిస్తు, ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయన్నారు. ప్రధాని మోదీ విశాఖ పర్యటనలో ఉక్కుఫ్యాక్టరీ సంరక్షణ, విభజన హామీలపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ నాయకులు చిగురుపాటి బాబూరావు, డీవీ కృష్ణ, సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, కాశీనాథ్, శ్రీదేవి, గుళ్లపల్లి వెంకరత్నం తదితరులు ప్రసంగించారు. పార్టీశ్రేణులు ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించడంతో పట్టణం ఎరుపెక్కింది.



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

నూతనోత్సాహంతో సేవలందించండి

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కృష్ణలంక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కొత్త ఏడాది మరింత ఉత్సాహంతో పనిచేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులను కోరారు. ఏపీ ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లాశాఖ 2025 క్యాలెండర్‌ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలందించడంలో ఉద్యోగులది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు పి.రమేష్, కోశాధికారి బి.సతీష్‌కుమార్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో డిజిటల్ లైసెన్సు విధానం

» ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంచాలకులు ఢిల్లీరావు

కృష్ణలంక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ వనరులైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారానికి అనుమతి లైసెన్స్ విధానంలో డిజిటల్ ఆన్‌లైన్ వ్యవస్థను అమలుచేస్తున్నట్లు ఏపీ వ్యవసాయ శాఖ సంచాలకుడు ఎస్.ఢిల్లీరావు తెలిపారు. మంగళగిరిలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ వనరుల తయారీదారులు, పంపిణీదారులు, డీలర్లు ప్రస్తుత విధానంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించి, క్రయ విక్రయాలను మరింత సులభతరం చేయడానికి డిజిటల్ లైసెన్స్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. డిజిటల్ లైసెన్స్ ఆన్‌లైన్ నిర్వహణ వ్యవస్థను 2025 నుంచి అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ ఆన్‌లైన్ వ్యవస్థతో వ్యాపారుల లైసెన్సు కాలపరిమితి, వారి దరఖాస్తు ఏ దశలో వున్నదో సూచించడం, రెన్యువల్ తదితర విషయాలను (మెసేజ్) సంక్షిప్త సమాచారంతో దరఖాస్తుదారునికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

యువతలో స్ఫూర్తినింపడమే లక్ష్యం

మంత్రి కొల్లు రవీంద్ర

» భావితరాల భవిష్యత్తుకు యువకెరటాలు నాంది : మంత్రి సవిత

» అలరించిన నాట్య ప్రదర్శనలు

» చిత్రలేఖనం పోటీలకు 10,500 మంది విద్యార్థులు

» ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు దరఖాస్తు

మచిలీపట్నం టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : యువతలో స్ఫూర్తినింపడమే లక్ష్యంగా యువకెరటాలు నిర్వహిస్తున్నామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. యువకెరటాలు 2025 కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం కొల్లు రవీంద్ర ప్రసంగించారు. 2014 నుంచి 2019 వరకు దిగ్విజయంగా నిర్వహిస్తూ వచ్చామన్నారు. 2019లో ప్రభుత్వం మారాక పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువతను చైతన్యవంతం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మళ్లీ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా యువ కెరటాలతో యువతలో టాలెంట్‌ని ప్రపంచానికి తెలియచెప్పడమే లక్ష్యంగా యువకెరటాలు. పీవీ సింధు లాంటి ఎంతోమంది క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలని అనుకుంటున్నామన్నారు. మన రాష్ట్రం నుంచి కూడా ఒలింపిక్ మెడల్స్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని, అందుకే ఒలింపిక్ క్రీడాకారులను ఇక్కడకు రప్పించామన్నారు. ప్రపంచ చెస్ ఛాంపియన్ మన తెలుగుబిడ్డ కోనేరు హంపి నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతో మందిని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా యువకెరటాలు నిర్వహిస్తున్నామని, ఎన్నడూ లేని విధంగా 15 వేల మంది చిన్నారులతో తొలి రోజు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. బందరుకు ఏం చేయాలన్నా ముందుంటామని, బందరుని ప్రపంచపటంలో నిలబెట్టే ప్రయత్నంలో ఒక అడుగు ముందే నిలబడతామని హామీ ఇస్తున్నామన్నారు. భావితరాల భవిష్యత్తుకు యువకెరటాలు నాంది పలికిందని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యుఎస్ సంక్షేమం, చేనేత జౌళిశాఖా మంత్రి ఎస్. సవిత అన్నారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన యువకెరటాలు కార్యక్రమాన్ని మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఈనాటి బాలలే రేపటి పౌరులని, యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి యువకెరటాలు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మంత్రి రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ, కుమారుడు కొల్లు పునీత్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జనసేన నాయకులు మాదివాడ రాము, గడ్డం రాజు, టీడీపీ నాయకులు బత్తిన దాసు, గొర్రెపాటి గోపీచంద్, ఎండి ఇలియాస్ పాషా, యార్లగడ్డ సీతారామయ్య, గోపు సత్యనారాయణ, లంకిశెట్టి నీరజ, సుశీల, కూటమి నాయకులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, హాజరైన యువత, విద్యార్థులు



పిరమిడ్ ఆకారంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ఉర్రూతలూగించిన కార్యక్రమాలు

యువకుల కేరింతలు.. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు.. ప్రముఖకళాకారుల కూచిపూడి నాట్య ప్రదర్శనలు.. గజల్ శ్రీనివాస్ గానం.. 10వేల 500 మంది విద్యార్థులతో చిత్రలేఖనం పోటీ.. ప్రముఖ ఉపన్యాసాలతో యువకెరటాలు 2025 మచిలీపట్నం నగర యువతను ఉర్రూతలూగించింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు వరుసగా విద్యార్థుల ప్రదర్శనలతో పాటు ప్రముఖ కళాకారుల సంగీత గానం, ఉపన్యాసాలు యువతను ఆలోచింప చేశాయి. వినూత్న రీతిలో సాగిన యువకెరటాలు కార్యక్రమం తొలిరోజు ఆసాంతం వేలాది ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో హిందూ కళాశాల ప్రాంగణం మార్మోగింది. మునుపెన్నడూ లేని విధంగా యువతలో వినోదంతో పాటు విజ్ఞానాన్ని నింపింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, కళానైపుణ్యాలను వెలికితీసేందుకు యువకెరటాలు కార్యక్రమం దోహదపడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఆబ్కారీ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, మంత్రి సతీమణి కొల్లు నీలిమల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు వినూత్న రీతిలో సాగాయి. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాల్లో మొదటి రోజు నగర ప్రజలను ఆకట్టుకుంది.

రేపు ట్రాఫిక్ ఆంక్షలు

» హైందవ శంఖారావం మహాసభ పురస్కరించుకుని మళ్లింపు

» కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్‌రావు

మచిలీపట్నం/గన్నవరం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గన్నవరం మండలం కేసరపల్లిలో ఆదివారం హైందవ శంఖారావం బహిరంగ సభ ఉన్న కారణంగా ట్రాఫిక్ మళ్లింపు చేసినట్లు కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ శనివారం రాత్రి 10 గంటల నుంచి ఆదివారం రాత్రి 10 గంటల వరకూ ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు.



- విశాఖపట్నం నుంచి చెన్నై వైపు వాహనాలు కాకినాడ జిల్లా కత్తిపూడి సెంటర్ నుంచి వయా కాకినాడ, యానాం, అమలాపురం, రాజోలు, నరసాపురం, మచిలీపట్నం, రేపల్లె, బాపట్ల మీదుగా ఒంగోలు వెళ్లాలి.
- చెన్నై నుంచి విశాఖపట్నం వైపు వాహనాలు ఒంగోలు నుంచి త్రోవగుంట, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, మచిలీపట్నం, లోస్రా బ్రిడ్జి, నరసాపురం, అమలాపురం, కాకినాడ, కత్తిపూడి మీదుగా విశాఖపట్నం వెళ్లాలి.
- విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వైపు వెళ్లు వాహనాలు తూర్పుగోదావరి జిల్లా మీదుగా దివాన్‌చెరువు, వైజాగ్ మీదుగా వయా గమాన్ బ్రిడ్జి, దేవరపల్లి, గోపాలపురం, జంగారెడ్డిగూడెం, అశ్వారావుపేట, సత్తుపల్లి, ఖమ్మం సూర్యాపేట వెళ్లాలి.
- హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లు వాహనాలు ఎన్టీఆర్ జిల్లా మీదుగా నందిగామ, మధిర, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, గామన్ బ్రిడ్జి మీదుగా విశాఖపట్నం వెళ్లాలి. ఇబ్రహీంపట్నం, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్, ఏలూరు మీదుగా విశాఖపట్నం వైపు వెళ్లాలి. రామవరప్పాడు రింగ్, నున్న, పాములు కాలువ, వెలగలేరు, జి.కొండూరు, మైలవరం, నూజివాడు, హనుమాన్ జంక్షన్, ఏలూరు మీదుగా విశాఖపట్నం వెళ్లాలి. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చేవారు రామవరప్పాడు ఫ్లై ఓవర్ మీదుగా ముస్తాబాద, సూరంపల్లి అండర్‌పాస్ ద్వారా కొత్త బైపాస్ రోడ్డుపై నుంచి బీబీ గూడెం అండర్ పాస్ ద్వారా గన్నవరం చైతన్య స్కూల్ జంక్షన్ వద్ద ఎన్‌హెచ్ 16 అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లాలి.

మ్యుటేషన్ స్కాంలో ఎట్టకేలకు విచారణ

» విచారణాధికారి భవాని ప్రసాద్ రాక

» అవినీతి అధికారుల్లో అలజడి

గుడివాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ పురపాలకసంఘంలో మ్యుటేషన్ పేరుతో జరిగిన రూ.1.50కోట్ల మేర కుంభకోణంపై విచారణ ఎట్టకేలకు ప్రారంభమైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 147మ్యుటేషన్‌లపై విచారణకు మున్సిపల్ ఆర్జేడీ ఎన్‌వీవీ సత్యనారాయణ సమగ్ర విచారణకు ఆదేశించారు. ఎనిమిది నెలలుగా ఎప్పుడా అని ఎదురు చూసిన విచారణ ప్రారంభంతో కుంభకోణం సూత్రదారుల్లో అలజడి మొదలైంది. విచారణాధికారిగా తాడిగడప కమిషనర్ భవానీ ప్రసాద్ విచారణ చేపట్టారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో విచారణాధికారి భవానీ ప్రసాద్ మ్యుటేషన్‌లు జరిగిన 2023-24 కాలవ్యవధిలో విధులు నిర్వర్తించిన మున్సిపల్ రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు, ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్‌ల నుండి సమాచారం సేకరించారు. ఈ నెల 17న మరోసారి లబ్దిదారులను విచారించనున్నట్లు, క్షేత్రస్థాయిలో కూడా పరిశీలన ఉంటుందని, పూర్తిస్థాయి నివేదికను ఆర్.జె.డికి అందజేస్తానని భవాని ప్రసాద్ తెలిపారు.

మల్లవల్లిలో పోలీస్ పహారా!

(5వ పేజీ తరువాయి)

మోహరించారు. నష్టపరిహారం కోసం పోరాడిన సుమారు 17 మందికిపైగా రైతులను గృహ నిర్బంధంలో ఉంచిన పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. గ్రామంలో 144 సెక్షన్ విధించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న భూమిలోని చెట్లను తొలగించి చదును చేయడంతో పాటు రహదారుల నిర్మాణానికి పనులు మొదలుపెట్టారు. పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారి (గ్రీన్ ఫీల్డ్ రహదారి)తో పాటు మల్లవల్లి, గొల్లపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులను బ్యారికేడ్లతో దిగ్బంధించారు. రెవెన్యూ, పోలీసు అధికారులను తప్ప ఇతరులను అనుమతించలేదు. పరిశ్రమలకు వెళ్లే కార్మికులు ఇబ్బందులు పడ్డారు. ఫ్యాక్టరీల ప్రతినిధులను గుర్తింపుకార్డులను చూసి మాత్రమే అనుమతించారు. గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, ఉయ్యూరు ఆర్డీవో హేలాషరోన్, జోనల్ మేనేజర్ బాబ్జీ, చీఫ్ ఇంజనీర్ (మాజీ జోనల్ మేనేజర్) సీతారాం, తహసీల్దార్ నాగభూషణం, రెవెన్యూ, సర్వే సిబ్బంది పర్యవేక్షణలో ఈ పనులు జరిగాయి. సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్, వీరవల్లి, ఆత్కూరు, ఉంగుటూరు, గుడివాడ, నందివాడ తదితర పోలీస్‌స్టేషన్ల నుంచి ఎస్సైలు, సిబ్బందితో పాటు మచిలీపట్నం నుంచి ప్రత్యేక దళాలు ఈ బందోబస్తులో పాల్గొన్నాయి.

భూ వివాదానికి కారణం రెవెన్యూ అధికారులే : రైతులు

అభివృద్ధికి అడ్డుపడబోమని, నష్టపరిహారం అందజేస్తే చాలని గతంలో పారిశ్రామికవాడకు వచ్చిన పవన్ కల్యాణ్‌కు, యువగళం పాదయాత్రలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో నారా లోకేశ్‌కు విన్నవించామని ప్రసాద్ అనే రైతు తెలిపారు. అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరించి నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో అప్పటి ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్ నరసింహారావులు బాపులపాడు ఎమ్మార్వో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారని, రెవెన్యూ రికార్డుల ఆధారంగా సుమారు 72 మంది వరకూ నష్టపరిహారం తీసుకునేందుకు అర్హత ఉన్నట్టు 2024-జూలైలో తేల్చారని, కోర్టులో ఉన్నవాటి గురించి తమకు తెలియదని చెప్పారు. అభివృద్ధికి రైతులు అడ్డుపడని తమపై బలవంతపు అరెస్టులు, గృహ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారుల నియంతృత్వ ధోరణి కేవలం రెచ్చగొట్టే చర్యలేనని శ్రీనివాసరావు, మురళీకృష్ణ, రామకృష్ణ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బుడమేరు ప్రక్షాళనకు కసరత్తు

(5వ పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబుకు అందజేయనున్నారు. నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో బుడమేరు ప్రక్షాళన చేపట్టనున్నారు. భవిష్యత్తులో విజయవాడకు వరద సమస్య లేకుండా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు మంత్రులు వెల్లడించారు. బుడమేరు, కృష్ణానదికి ఒకేసారి వరద వస్తే ఏం చేయాలన్న దానిపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులనూ ఇందులో భాగస్వాములను చేయనున్నారు. బుడమేరు వరద నియంత్రణ పనులకు సంబంధించి కేంద్ర నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ముందుగా సమగ్ర నివేదికను తయారు చేసి కేంద్రానికి నివేదించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో బుడమేరు విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఫిబ్రవరిలో పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పెనమలూరు
● పెనమలూరు ● గన్నవరం
ఆంధ్రజ్యోతి 7
శనివారం
4 జనవరి 2025
www.andhrajyothy.com

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్ 109,117, 128
చికెన్ విత్ స్కిన్ 212
చికెన్ స్కిన్‌లెస్ 222
నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.35

చేపల సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలని ఆందోళన

కంకిపాడు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : చేపల సొసైటీలో సభ్యత్వం ఇప్పించాలని కోరుతూ గొడవర్రు గ్రామస్థులు కంకిపాడు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వి. మరియదాసు మాట్లాడుతూ, గొడవర్రు గ్రామ పరిధిలో చేపల సొసైటీలో 250 మంది సభ్యులుండేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య 110కి చేరిందన్నారు. కొత్తగా సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. చేపల సొసైటీలో సభ్యత్వం ఉన్న వారు చెరువును ఇతరులకు లీజుకు ఇచ్చి లీజు దారుడు ఇచ్చినంత తీసుకుంటున్నారని ఆరోపించారు. చేపల సొసైటీ సభ్యత్వం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బి. రాజు, పి. ప్రసాద్, సీహెచ్ సతీష్, సీహెచ్ మధుబాబు, ఎన్. వేరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు ఇక్కడే!

- బాపులపాడు పీహెచ్‌సీ ఆవరణలో శరవేగంగా ల్యాబ్ భవన నిర్మాణం
- భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు
- కూటమి ప్రభుత్వ రాకతో పనులు వేగవంతం


బాపులపాడు పీహెచ్‌సీ ఆవరణలో నిర్మిస్తున్న ల్యాబ్

(హనుమాన్‌జంక్షన్ - ఆంధ్రజ్యోతి)

బాపులపాడు పీహెచ్‌సీ ఆవరణలో చేపట్టిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మండల ప్రజానీకానికి త్వరలోనే వైద్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగం యూనిట్ ఏర్పాటుకు 2022లో రూ.50లక్షలు నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గతేడాది ఆగస్టు 9న భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. పనులు చురుగ్గా సాగుతున్నాయి. భవన నిర్మాణ పనులు ప్లాస్టింగ్ దశకు చేరుకున్నాయి. జనవరి నెలాఖరు నాటికి భవన నిర్మాణం పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.ఈ ల్యాబ్ అందుబాటులోకి వస్తే పీహెచ్‌సీకి వచ్చే రోగులకు అన్ని రకాల రక్త, మల, మూత్ర పరీక్షలు నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందని ప్రజానీకం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు అసంపూర్తిగా నిలిచిపోయిన బాపులపాడు పీహెచ్‌సీ భవనం నిర్మాణాన్ని కూడా త్వరిగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.


మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేశ్‌కుమార్

కోడిపందేలు, జూదం నిర్వహిస్తే చర్యలు

ఉయ్యూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కోడిపందేలు, పేకాట వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉయ్యూరు మండల తహసీల్దార్ ఎం. సురేశ్‌కుమార్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కోడిపందేలు, పేకాట నిరోధంపై అధికారులు, ఉద్యోగులతో మండల కమిటీ సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఎంపీడీవో శేష గిరిరావు, పశువైద్యురాలు వీణ, ఉయ్యూరు కమిషనర్ వెంకటేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు. వీటికి సంబంధించి మండల పరిధిలో ఇప్పటి వరకు 9 మందిని బైండోవర్ చేసినట్టు తహసీల్దార్ తెలిపారు.


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ప్రాంగణ ఎంపికల్లో 28 మందికి ఉద్యోగాలు

ఉయ్యూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ఉపాధి శిక్షణ విభాగం, దివీస్ ఫార్మాస్యుటికల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 28 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికకు 80 మంది విద్యార్థులు హాజరు కాగా వారిని దివిస్ ఫార్మాస్యుటికల్ కంపెనీ హెచ్‌ఆర్ కె.శ్రీరామకృష్ణ వివిధ దశల్లో ఇంటర్వ్యూ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, ఉపాధి శిక్షణ అధికారి ఏఎస్ శ్రీనివాసరావు, వీఎస్‌వీ కిషోర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.


కొండాలమ్మ దేవస్థానం హుండీల

ఆదాయం రూ.22.16 లక్షలు

గుడ్లవల్లేరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ దేవస్థానంలో హుండీల కానుకలను శుక్రవారం లెక్కించారు. 57 రోజులకు రూ.22.16 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. హుండీ లెక్కింపు తనిఖీ అధికారి, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ అధికారులు, గుడ్లవల్లేరు పోలీసుల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగిందని కొండలరావు తెలిపారు.


మానవత కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి

మహిళాభ్యుదయవాది సావిత్రిబాయి పూలే

హనుమాన్‌జంక్షన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : విద్యతోనే మహిళాభ్యుదయం వికసిస్తుందని నమ్మి మహిళల్లో అక్షరాస్యతను పెంచడానికి ఉపాధ్యాయురాలిగా విశేషంగా కృషి చేసిన సావిత్రి బాయిపూలే ఆదర్శనీయురాలు అని మానవత రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డులోని మానవత కార్యాలయంలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు వేగిరెడ్డి సూర్యనారాయణ, జేవీవీ సత్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, చెక్కా సుబ్బారావు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : వీరవల్లి, రేమల్లె, మడిచర్ల, మల్లవల్లి హైస్కూళ్లలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి హెచ్‌ఎం నిర్మల, ఉపాధ్యాయ కార్యదర్శి రమణగోపాల్ పాల్గొన్నారు. రేమల్లె హెచ్‌ఎం లూథర్‌పాల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. మడిచర్ల ఎంపీపీ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే వేషధారణలోని విద్యార్థులు కేక్‌కట్ చేసి నివాళులర్పించారు.


సావిత్రిబాయి పూలే వేషధారణలో మడిచర్ల విద్యార్థినులు

ధనేకులలో సంక్రాంతి సంబరాలు రేపు

లబ్బీపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కమ్మవారి సేవా సమితి గ్రేటర్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ నెల 5న గంగూరులోని ధనేకుల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ క్యాంపస్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సమితి సభ్యులు, సంబరాల నిర్వాహకులు కిలారు ఫణి ప్రసాద్ తెలిపారు. లబ్బీపేటలోని ఒక హోటల్‌లో శుక్రవారం సంబరాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉప రాష్ట్రపతి పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా, తెలంగాణా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశిష్ట అతిథిగా పాల్గొంటారని తెలిపారు. పండుగ పురస్కరించుకుని మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పందెపు ఎడ్లు, కోడి పుంజులు, పక్షులు, వివిధ జంతువుల ప్రదర్శన, వీరనాట్యం, కోలాటం, హరిదాసు, గంగిరెద్దుల ప్రదర్శన, ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. తమ సమితి 2016లో ప్రారంభించామని, రాష్ట్రంలో అనేక చోట్ల కమ్మవారి ఆడపిల్లలు చదువు కోలేని స్థితిలో ఉన్నారని, ప్రతి సంవత్సరం ప్రతిభగల ముప్పై మందిని ఎంపిక చేసి విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ సంబరాల్లో కమ్మ వారందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వేములపల్లి అనురాధ, ముత్తవరపు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బీజేపీ మండల అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

గన్నవరం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గ్రామస్థాయి నుంచి బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో మండల స్థాయి విస్తృత సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీ అధ్యక్షులుగా నీలం అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు క్షేత్ర స్థాయిలో వివరించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు కురుమద్దాలి ఫణికుమార్, నాదెండ్ల మోహన్, కానూరు శేషు మాధవి, అన్నపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నల్లూరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


గన్నవరం మండల బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన నీలం అశోక్‌ను సన్మానిస్తున్న చిగురుపాటి కుమారస్వామి

ఉంగుటూరు : బీజేపీ ఉంగుటూరు మండల అధ్యక్షుడిగా వెన్నూతల గ్రామానికి చెందిన పాటూరి శివసీతారాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు రామకోటి అధ్యక్షతన శుక్రవారం గ్రామంలో పార్టీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నాదెండ్ల మోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘాల సభ్యులు కొట్నాని బాజీ, భట్టిప్రోలు చంటిబాబు, మాజీ వైస్‌ప్రెసిడెంట్ కర్రి రంగారావు, వేమండ శ్రీనివాసరావు, అలజంగి మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ ఉంగుటూరు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శివసీతారాములును అభినందిస్తున్న బీజేపీ నాయకులు

ఉయ్యూరు : భారతీయ జనతాపార్టీ ఉయ్యూరు పట్టణ, మండల అధ్యక్షుల ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. స్థానిక సుశ్రుత హాస్పిటల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడుగా కొండపల్లి రాజు, రూరల్ మండల అధ్యక్షురాలిగా పొను గుమాటి జ్యోత్స్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దీవి చిన్మయ, పెనమలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు ఎస్. శేషకుమార్, మండల ఎన్నికల అధికారి పీఎస్ఎన్ మల్లికార్జునరావు, అసెంబ్లీ కన్వీనర్ దీవి రోహిణికుమార్ ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు.


నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న పీఏసీఎస్ ఉద్యోగులు

ఉద్యోగులపై దాడులు అమానుషం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : రైతులకు చేరువగా ఉంటూ సేవలందిస్తున్న పీఏసీఎస్ ఉద్యోగిపై దాడి చేయడం అమానుషమని,దాడి చేసిన వ్యక్తిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపనేని రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీపీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు బాపులపాడు మండల పీఏసీఎస్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం విధులకు హాజరయ్యారు. ఈలప్రోలు పీఏసీఎస్‌లో కార్యదర్శిగా పనిచేస్తున్న పవన్‌కుమార్‌ను దాడి చేసిన బత్తుల శ్రావణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ అవినాష్, బ్రాంచి ఆర్గనైజర్ వడ్డి సుమన్, సూపర్‌వైజర్లు నజీర్, రామారావు పాల్గొన్నారు.



డీఈవో రామారావు, డీవైఈవో పద్మారాణి నుంచి బహుమతి అందుకుంటున్న మౌనిష్

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో మౌనిష్ ప్రతిభ

పమిడిముక్కల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో పమిడిముక్కల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థి వి.వి.మౌనిష్ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. గుడివాడలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో మౌనిష్ తయారు చేసిన స్మార్ట్ పేడీ షెల్టర్‌కు ద్వితీయ బహుమతి లభించింది. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, గుడివాడ ఉప విద్యాశాఖ అధికారి పద్మారాణి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జాకీర్ అహ్మద్ తదితరులు మౌనిష్‌కు బహుమతులు అందజేశారు.


గన్నవరంలో కరపత్రాలు అందజేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజలందరూ సమైక్యంగా ఉండాలి

గన్నవరం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : సమైక్యతకు విఘాతం కలిగించే విద్వేష పూరిత భావోద్వేగాలను దరి చేరనీయకుండా ప్రజలంతా సమైక్యంగా ఉండాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గన్నవరంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ప్రభుత్వ జోక్యం వద్దని హిందువులే అధిపతులుగా ఉండాలని ప్రచారం చేస్తున్న మతోన్మాదులు అదే హిందువుల్లో 80 శాతంగా ఉన్న దళితులు, ఆదివాసీలు, మహిళలకు సమానత్వం ఇవ్వడానికి నిరాకరిస్తున్న విషయాలను ప్రజలు గమనించాలని కోరారు. నాయకులు ఆంజనేయుడు, నాగేశ్వరరావు, ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

ఉయ్యూరు : విద్యుత్ చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై ప్రభుత్వం పెనుభారం మోపిందని సీపీఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేశ్ విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ స్థానిక సుందరమ్మ పేటలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యుత్ చార్జీల పెంపుతో పేద, మధ్యతర గతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పెంచిన చార్జీలు తగ్గించకపోతే ప్రజాపోరాటం చేస్తామన్నారు.


సుందరమ్మపేటలో కరపత్రాలు పంపిణీస్తున్న సీపీఎం నాయకుడు రాజేశ్


బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

బాధితురాలికి అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

కంకిపాడు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కొడాలి నిత్యకు రూ. 5.50 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల టీడీపీ అధ్యక్షులు కొయ్యా ఆనంద్ ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

కూచిపూడి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధికి విద్యాకమిటీలు, ఉపాధ్యాయులు సంయుక్తంగా కృషి చేయాలని కూచిపూడి ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కూనపరెడ్డి లక్ష్మీకళ పేర్కొన్నారు. విద్యాకమిటీ సమావేశం సందర్భంగా బాలల హక్కులు, పరిరక్షణ, కమిటీ సమావేశాలు నిర్వహణ, విధివిధానాపై ఆమె కమిటీతో చర్చించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

PLOT FOR SALE
» కేసరిపల్లి To సావారిగూడెం నందు ఇల్లు కట్టుకోవటానికి అనుకూలంగా ఉన్న Plots కలవు. చ.గ రూ. 7,500/-. సంప్ర. 93469 18356
AJB - 748

CHANGE OF NAME
» I T.LAKSHMI (old Nmae) W/o Tellakula Gopala Krishna Murthy Resident of D.No. 11-45-131, Tavvavari Street, Old Sivalayam, Sivalayam Street, One Town, Vijayawada, NTR Dt., AP. Hence I have changed my name to TELLAKULA VENKATA UDAYA LAKSHMI (new name) here after my name is known as TELLAKULA VENKATA UDAYA LAKSHMI.
AJB- 225686

TO-LET
» ఊర్మిలానగర్ 100 Ft మెయిన్ రోడ్డు బ్రహ్మంగారి గుడి దగ్గర గోడౌన్ అద్దెకు కలదు. విశాలమైన పార్కింగ్. సంప్ర: సెల్:99483 54748, 70939 39716
AJB- 225606

FLAT FOR SALE
» గొల్లపూడి ఒన్ సెంటర్ పోస్టాఫీసు రోడ్డులో గ్రూప్ హౌస్ ఫస్ట్ ఫ్లోర్, నార్త్ ఫేసింగ్ 2BHK అమ్మబడును. 2వీలర్ పార్కింగ్. 25 లక్షలు మాత్రమే ✆ 96666 94418
AJB- 36

VEHICLE FOR SALE
» AP 31 TD 5809 TATA LPK 2518 TC Model 2013 వాహనము ది. 09-01-2025న ఉదయం 10-30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 80743 82228, 89779 29091
AJB- 1173

WANTED
» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజూ 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర. సెల్: 9848356777, 9347090425
AJB-225607

» ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు 12 గం.ల డ్యూటీకి 45 సంవత్సరముల లోపు స్త్రీ / పురుషులు కావలెను. సంప్ర: 63002 05484, 73828 96676.
AJB- 746

» మెట్రో పాలిటన్ హోటల్ విజయవాడకు స్టాఫ్ కావలెను. 1) ఎలక్ట్రీషియన్ 2) ప్లంబర్ 3) హౌస్ కీపింగ్ బాయ్స్ 4) వెయిటర్స్ 5) సెక్యూరిటీ గార్డ్స్. ఆకర్షణీయమైన జీతం ✆ 72888 85598
AJB- 1162

» VJA, మొగల్‌రాజ్‌పురం బ్యూటీ పార్లర్ (Only for Ladies) లో పనిచేయుటకు అనుభవం గల లేడీ బ్యూటీషియన్ కావలెను. సంప్రదించండి. సెల్ :96662 53939
AJB - 225298

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

అంపాపురంలో బరి ఏర్పాటుకు సన్నాహాలు!

» సమాలోచనలు పూర్తి చేసిన నిర్వాహకులు

» ఈసారి నిర్వహణలో పాలుపంచుకోనున్న ఎన్నారైలు

» నేటి నుంచి ప్రారంభం కానున్న బరి పనులు



(ఆంధ్రజ్యోతి-హనుమాన్‌జంక్షన్‌రూరల్‌): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నికగన్న అంపాపురం బరి సంక్రాంతి కోడి పందేలకు మళ్లీ సిద్ధమవబోతోంది. బరి నిర్వహణలో ఈ సారి ఎన్నారైలు కూడా పాలుపంచుకుంటున్నారని తెలుస్తోంది. దీనిపై నిర్వాహకుల సమాలోచనలు పూర్తయినట్టు సమాచారం. బరి ఏర్పాటు కోసం పనులను నిర్వాహకులు శనివారం నుంచి ప్రారంభించనున్నారు. పండగ మూడు రోజులూ రోజుకు 15 పందేల చొప్పున వేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. అంపాపురం బరి ప్రాధాన్యం తగ్గకుండా చుట్టుపక్కల గ్రామాల్లో బరులను అవసరమైతే ఆపివేసేందుకు కూడా నిర్వాహకులు సిద్ధమవుతున్నారని గ్రామాల్లో బరులు నిర్వహించే పందెపురాయుడు ఒకరు తెలిపారు. బరి ఇక్కడే ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి బాపులపాడు మండలానికి చెందిన వారికే ఎక్కువ కోసులు కావాలని కొందరు డిమాండ్ చేయడం నిర్వాహకులకు తలనొప్పిగా మారింది. మొత్తం కోసుల్లో కొంత మందికి వాటాలు, మరికొంత మందికి కోసులు కేటాయించి సమస్యను పరిష్కరించినట్లు తెలుస్తోంది.

కోసుల్లో వాటాల కోసం ప్రదక్షిణలు

గతంలోలాగా ఈసారి కూడా బయట వారికి కోసులు అమ్ముతారనే ప్రచారం జరగడంతో కొందరు డబ్బు సంచులతో నిర్వాహకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. కోసుల కోసం భారీస్థాయిలో సిఫారసులు మొదలయ్యాని, మండలాల వారీగా పంపకాలు, కోసులో వాటాల కోసం మంత్రుల సిఫారసుల కోసమూ ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఇదే అదనుగా కొందరు తమకు వాటా వచ్చేసిందంటూ గ్రామాల్లో నగదు సమీకరణ చేస్తున్నారు. అంపాపురంలో కోసుల నిర్వహణకు వీలుగాకపోతే తమకు వేరే బరి ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరుతున్నట్టు తెలుస్తోంది.

ముందస్తు చెల్లింపులకూ సిద్ధం

అంపాపురం బరిలో పెద్దబజారు, చిన్నబజారుతో పాటు నంబర్లాట నిర్వహించుకునేందుకు అవసరమైతే ముందస్తు డిపాజిట్ చెల్లించేందుకు కూడా కొందరు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తినుబండారాలు, బిర్యానీ పాయింట్లు ఏర్పాటు చేసుకునేందుకు చిన్నవ్యాపారులు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో పుంజుల విక్రయాలు

ప్రత్యేక తర్ఫీదుతో పందేనికి సిద్ధం చేసిన కోళ్లను కొనేందుకు పలువురు ప్రవాసాంధ్రులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలుస్తోంది. పందేల కోసం కోడి పుంజులను ఆన్‌లైన్‌లో ముందుగానే నగదు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. మొబైల్ యాప్‌ల ద్వారా కోడిపుంజుల పనితనాన్ని పరిశీలిస్తూ అప్పటికప్పుడే నగదు చెల్లింపులు చేస్తున్నారు. పందెపు కోడి పుంజుల పరిణామం, ఎగిరే తీరు, రంగును బట్టి రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేస్తున్నారని రేమల్లెకు చెందిన పెంపకందారుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఎన్నారైలే ఎక్కువగా ఉన్నారని తెలిపారు.



రుణం తీర్చుకున్నారు

తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉండడాన్ని చూసి చలించిపోయారు ఆ దంపతులు. వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బంది పడడాన్ని ప్రత్యక్షంగా చూసి పాఠశాల అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. తమ ఉన్నత స్థితికి పునాదైన ఆ పాఠశాల రుణం తీర్చుకునేందుకు ముందుకు కదిలారు. ఖర్చుకు వెనుకాడకుండా తరగతి గదుల నిర్మాణంతో పాటు అన్ని వసతులూ కల్పించారు. వారి చేయూతతో నేడు ఆ పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారిపోయి సర్వాంగ సుందరంగా తయారయింది. కంచికచర్ల మండలం మోగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూపురేఖలు మార్చిన లారస్ ల్యాబ్స్ సీఈవో డాక్టర్ చావా సత్యనారాయణ- నాగరాణి దంపతులు అందరి ప్రశంస అందుకుంటున్నారు.



సర్వాంగ సుందరంగా మోగులూరు హైస్కూల్

» చదువుకున్న బడిలో అన్ని సదుపాయాలూ కల్పించారు

» లారస్ ల్యాబ్స్ సీఈవో చావా సత్యనారాయణ-నాగరాణి దంపతుల ఆర్థిక చేయూత

» మారిన మోగులూరు హైస్కూల్ రూపురేఖలు



పాఠశాలలో నిర్మించిన సిమెంట్‌రోడ్డు



భోజనాలు చేసేందుకు డైనింగ్ హాల్



విద్యార్థుల తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్

(ఆంధ్రజ్యోతి - కంచికచర్ల)

మోగులూరు హైస్కూల్ భవనాన్ని 1962లో నిర్మించారు. భవనం శిథిలావస్థకు చేరింది. ప్రమాదం పొంచి ఉండటంతో భవనాన్ని తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. పాఠశాలలో సైన్సు ల్యాబ్‌లు లేవు. తాగునీటి సదుపాయం లేదు. బోర్‌వెల్ లేకపోవడంతో వాడుక నీరు కూడా లేదు. టాయిలెట్లు లేవు. విశాలమైన ఐదు ఎకరాల ఆవరణ ఉన్నప్పటికీ ఆటలకు అనువుగా లేదు. ఆవరణ లోతట్టుగా చెట్లు, పిచ్చి మొక్కలతో చిట్టడవిగా ఉండేది.

రూ.4.70 కోట్లతో తరగతి గదులు, ల్యాబ్‌లు

మున్నలూరు గ్రామానికి చెందిన లారస్ లాబ్స్ సీఈవో డాక్టర్ చావా సత్యనారాయణ, ఆయన సతీమణి నాగరాణి దంపతులు మోగులూరు పాఠశాలలోనే విద్యనభ్యసించారు. పాఠశాల దుస్థితిని మోగులూరు, మున్నలూరు గ్రామాలకు చెందిన పలువురు చావా సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. బాగు చేయాల్సిందిగా కోరారు. వెంటనే వారు సానుకూలంగా స్పందించారు. దీనస్థితికి చేరుకున్న పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం అందించారు. రూ.4.70 కోట్లతో తరగతి గదులు, ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్‌లు, రూ.49 లక్షలతో ప్రహరీ, రూ.25 లక్షలతో పాఠశాలకు రెండు వైపులా నాలుగు వందల మీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించారు. రూ.37.5 లక్షలతో ఆవరణ బాగుచేసి గ్రావెల్‌తో మెరక చేశారు. మధ్యాహ్న భోజనం కోసం కిచెన్‌రూమ్ నిర్మించారు. తాగునీటి కోసం ప్రత్యేకంగా బోర్‌వెల్ వేసి, 15వందల లీటర్ల సామర్థ్యం ఉన్న ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. బాలబాలికలకు విడివిడిగా టాయిలెట్ల సదుపాయం కల్పించారు.

ప్రారంభించేందుకు సన్నాహాలు

ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా నూతన భవనాలను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విద్యాశాఖాధికారులు శుక్రవారం పాఠశాలకు వచ్చి పరిశీలించి వెళ్లారు. ఈనెల ఆరో తేదీన కార్యక్రమం ఖరారైందని చెబుతున్నారు. అయితే అధికారిక సమాచారం లేదు. మోగులూరుతో పాటుగా మున్నలూరు, కునికినపాడు గ్రామాలకు అందుబాటులో ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 16 మంది ఉపాధ్యాయులు, 314 మంది విద్యార్థులున్నారు.

విమానాశ్రయం నూతన టెర్మినల్ బిల్డింగ్

కూచిపూడి, అమరావతిల వైభవం ఉట్టి పడేలా..

నూతన డిజైన్లకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర

(ఆంధ్రజ్యోతి, విజయవాడ /గన్నవరం): నవ్యాంధ్రకు తలమానికంగా ఉన్న విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్మిస్తున్న నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌ను అమరావతి, కూచిపూడిల వైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దేలా రూపొందించిన సరికొత్త డిజైన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. టెర్మినల్ బిల్డింగ్ పనులు 50 శాతం పూర్తి కావడంతో ఆర్కిటెక్చరల్ డిజైన్లను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫైనల్ చేశారు. టెర్మినల్ బిల్డింగ్ ఎలివేషన్ ఒకే మాదిరిగానే ఉన్నా థీమ్ మారుతుంది. టెర్మినల్ ముందు, వెనుక, లోపల, బయట పూర్తిగా కూచిపూడి వైభవం కనిపించేలా ఉంటుంది. దేశ విదేశాల నుంచి వచ్చే వారికి కూచిపూడి గొప్పతనాన్ని వివరించేలా ఎయిర్‌పోర్టులో కూచిపూడి భంగిమలు ఉంటాయి. అమరావతి రాజధాని స్థూపాలు, ధర్మచక్రాలు టెర్మినల్ బిల్డింగ్‌లో కనిపిస్తాయి. ఓవైపు కూచిపూడి, మరోవైపు అమరావతిల విశిష్టతల కలబోతతో ఉట్టిపడే సరికొత్త డిజైన్లు ఆకర్షిస్తున్నాయి. టెర్మినల్ బిల్డింగ్ పనులు 50 శాతం పూర్తి కావటంతో జూన్ నెలాఖరుకల్లా నూతన టెర్మినల్ బిల్డింగ్‌ను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుంది.



అధికారులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

జూన్‌లోపు పనులు పూర్తిచేయాలి: రామ్మోహన్‌నాయుడు

నూతన టెర్మినల్ భవనం నిర్మాణ పనులు జూన్‌లోపు పూర్తి చేయాలని అధికారులను కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు ఆదేశించారు. శుక్రవారం టెర్మినల్ నిర్మాణ పనులను ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారులు నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



రోటా ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్

పారిశ్రామిక అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

» రోటా ఫెయిర్ ప్రారంభోత్సవంలో మంత్రి టీజీ భరత్

లబ్బీపేట, జనవరి 3(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని ప్రాంతానికి పూర్వ వైభవం వచ్చింది. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. యువ పారిశ్రామికవేత్తలకు చేయూత అందించాలనే సంకల్పంతో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది.' అని పరిశ్రమలు శాఖ రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్లో మూడు రోజుల పాటు నిర్వహించే రోటా ఫెయిర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు శూన్యమన్నారు. మూడు రోజుల పాటు రోటా ఫెయిర్ జరగనుందని, సంక్రాంతి పండుగ షాపింగ్‌కు రోటా ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, నగర ప్రజలు ఈ ఫెయిర్‌ను సందర్శించాలని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షుడు గుడిపాటి కిషోర్ బాబు కోరారు. దీని ద్వారా లభించే నగదును పోలియో నిర్మూలన కోసం వినియోగిస్తామని తెలిపారు. రోటరీ క్లబ్ మిడిల్ టౌన్ కార్యదర్శి సుందర్ రెడ్డి, రోటా ఫెయిర్ ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్లు చిన్నం మధుబాబు, అమూల్య శ్రీనివాస్, క్యానిక్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.



ఔటర్ రింగ్ రోడ్డు రెండో ఫ్లైఓవర్ నుంచి ముస్తాబాద వెళ్లే రోడ్డుపై భారీ గోతులు

ముస్తాబాధ రోడ్డు

» అధ్వానపు రహదారిపై వాహనదారుల అవస్థలు

» బుడమేరు వరద పోవడానికి దగ్గరుండి రోడ్డుకు గండ్లు కొట్టించిన మంత్రి నారాయణ, అప్పటి కమిషనర్

» మరమ్మతులు పట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు



రామవరప్పాడు ఔటర్ రింగ్‌రోడ్డుపై రెండో ఫ్లై ఓవర్ నుంచి ముస్తాబాద గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. బుడమేరు వరద పోవడానికి అప్పట్లో మంత్రి నారాయణ, విజయవాడ కమిషనర్ దగ్గరుండి రోడ్డుపై పలుచోట్ల గండ్లు కొట్టించారు. వరద తగ్గాక పూడ్చించారు. కానీ రహదారి మరమ్మతులు పట్టించుకోలేదు. దీంతో ఈ రహదారిపై పలుచోట్ల గోతులు ఏర్పడి అధ్వానంగా ఉంది. ఈ రహదారిలో పలు వ్యాపార సంస్థలు, గోడౌన్లు ఉన్నాయి. వందలాది ఉద్యోగులు, వ్యాపార సంస్థల్లోకి వచ్చే కంటెయినర్లు, లారీలతో రోడ్డు ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. వారంతా ప్రయాణానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు నిర్మించాలని వారు కోరుతున్నారు. -విజయవాడ

ప్రజారవాణా సంస్థ ఉద్యోగుల

సమస్యలు పరిష్కరించండి



రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ విజయానంద్‌తో పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు

వన్‌టౌన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): ప్రజారవాణా సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎ.విజయానంద్‌ను ప్రజారవాణా సంస్థ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు కోరారు. శుక్రవారం సచివాలయంలో విజయానంద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపర్తి వెంకట రమణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, కోశాధికారి పీవీ విశ్వమోహన్ పాల్గొన్నారు.

010 పద్దు ద్వారా జీతాలు ఇప్పించండి

» ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్‌కు గ్రంథాలయ ఉద్యోగుల వినతి

వన్‌టౌన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి, 010 పద్దు ద్వారా గ్రంథాలయ ఉద్యోగులకు జీతాలు ఇప్పించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుదల చేయాలని, పెన్షన్, పీఆర్సీ బకాయిల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్‌కు నూతనంగా ఎన్నికైన జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల కార్యవర్గం విన్నవించింది. కార్యవర్గ ప్రమాణస్వీకారం శుక్రవారం గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు రాష్ట్ర నాయకులను కలిశారు. గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బీరం వెంకటరమణ, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కళ్లేపల్లి మధుసూదనరాజు, పూర్వ అధ్యక్షుడు కోన దేవదాసు, జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, అసోసియేట్ అధ్యక్షుడు ఐ.వి.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం మాయం కేసు నిందితుల

బెయిల్ పిటిషన్‌పై విచారణ 6కు వాయిదా

మచిలీపట్నం, జనవరి 3(ఆంధ్రజ్యోతి): పొట్లపాలెంలో మాజీ మంత్రి పేర్ని నానికి చెందిన గోడౌన్‌ల నుంచి సీఎంఆర్ బియ్యం మాయం కేసులో రిమాండ్‌లో ఉన్న నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈనెల 6వతేదీకి వాయిదావేస్తూ స్పెషల్ మొబైల్ మేజిస్ట్రేట్ శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. ఈ కేసులో గోడౌన్ మేనేజర్ మానసతేజ, పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగారావును గత నెల 30వతేదీన పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. తమకు బెయిల్ ఇవ్వాలని వీరు గురువారం పిటిషన్లు దాఖలుచేవారు. శుక్రవారం ఈ పిటిషన్లను పరిశీలించి, సోమవారంనాటికి విచారణను న్యాయమూర్తి వాయిదావేశారు.

వలంటీర్లను కొనసాగించాలి



లెనిన్ సెంటర్‌లో భిక్షాటన చేస్తున్న వలంటీర్లు

గవర్నర్‌పేట, జనవరి 3(ఆంధ్రజ్యోతి): 'గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను కొనసాగించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి' అంటూ కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ వలంటీర్స్ అసోసియేషన్(ఏఐవైఎఫ్) నేతలు కోరారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం లెనిన్ సెంటర్‌లో వలంటీర్లు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడారు. వలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగాల నుంచి తొలగించొద్దని, ఎన్నికల వాగ్దానం అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం వలంటీర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటపై నిలబడకుండా యూటర్న్ తీసుకోవడం బాధాకరమని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు అన్నారు. వలంటీర్లకు న్యాయం జరిగే వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు. వలంటీర్లతో పాటు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వర్లరాజు, బి.నానాజీ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ఎలుకల మందు తాగడంతో వారం నుంచి ఆస్పత్రిలో చికిత్స

వన్‌టౌన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బోయ కల్యాణ్ వారం క్రితం ఎలుకల మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ సంఘటన కాలేజీలో విద్యార్థి వర్గాల్లో కలకలం రేపింది. దీంతో కళాశాలకు సెలవు ప్రకటించారు. విద్యాధరపురానికి చెందిన కల్యాణ్ విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో అతని నుంచి ఆస్పత్రి అవుట్‌పోస్టు పోలీసులు ఆత్మహత్యాయత్నానికి కారణాలపై వాంగ్మూలం తీసుకున్నారు. పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీలో కల్యాణ్ బీటెక్-ఈఈఈ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడని, రెండు నెలలుగా కాలేజీలో ప్రాజెక్టు పనులపై గ్రూపులో మెసేజ్‌లు పెడుతున్నాడని, కాలేజీలో అందరూ ఆ మెసేజ్‌లు ఓ విద్యార్థిని గురించి పెడుతున్నానంటూ గేలి చేయడం, మానసికంగా ఒత్తిడి తీసుకువచ్చాడని, దీంతో డిసెంబరు 27వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో ఇంటిలో ఉన్న ఎలుకల మందును తినేసి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వాంగ్మూలంలో పేర్కొన్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని ఇంటిలో ఎవరికీ చెప్పలేదని, 28వ తేదీ ఉదయం తన అన్న దిలీప్‌కు చెప్పడంతో అతను వెంటనే బైక్ పైన సితార సెంటర్‌లోని పీహెచ్‌సీకి కిత్స నిమిత్తం తీసుకెళ్లాడని తెలిపారు. అక్కడ నుంచి కొత్త ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లడంతో అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు.

హెచ్‌వోడీ మందలించాడని ఆరోపణ

హెచ్‌వోడీ మందలించడంతోనే ఎలుకలు మందు తాగాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం కాలేజీకి సెలవు ప్రకటించి, విషయాన్ని గోప్యంగా ఉంచిందని, హెచ్‌వోడీని సస్పెండ్ చేసిందని సమాచారం. బోయ కల్యాణ్ మృతిపై తల్లిదండ్రులు చేసని ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చురుగ్గా హైందవ శంఖారావం సభ ఏర్పాట్లు

» 30 ఎకరాల్లో బహిరంగ సభ

» 150 మంది స్వామీజీలు కూర్చునేందుకు వీలుగా భారీ స్టేజీ

» 50 గ్యాలరీల్లో లక్ష కుర్చీలు



సభా ప్రాంగణం వద్ద భారీ స్టేజీ, స్క్రీన్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

గన్నవరం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో ఈనెల 5న నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభ ఏర్పాట్లు వేగంతంగా సాగుతున్నాయి. 30 ఎకరాల్లో బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నారు. 150మంది స్వామీజీలు కూర్చునేందుకు భారీ స్టేజీ నిర్మిస్తున్నారు. 50 గ్యాలరీల్లో లక్షకు పైగా కుర్చీలు వేస్తున్నారు. సభకు వచ్చిన వారు వీక్షించేందుకు 14 భారీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. సభాస్థలికి నాలుగు మార్గాల్లో వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పార్కింగ్‌కు కంకిపాడు రోడ్డు, సావరగూడెం రోడ్డులో 150 ఎకరాలకుపైగా భూములను చదును చేస్తున్నారు. అక్కడ మార్కింగ్‌లు వేసి వాహనాలు నిలిపేలా ఏర్పాట్లు చేపట్టారు. 3500 బస్సులు, 7రైళ్లు, 20వేల బైకులలో హిందూ కుటుంబీకులు వస్తున్నారని చెబుతున్నారు. రైళ్లల్లో వచ్చేవారికి ఉప్పులూరు స్టేషన్ వద్ద దిగి సభకు వచ్చేటప్పుడు అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. మరుగు దొడ్లు ఏర్పాటు చేశారు. అయోధ్య రామాలయం ట్రస్టు కోశాధికారి గోవింద గిరి మహరాజ్‌తో పాటు దేశంలోనే ప్రధాన స్వామీజీలు హాజరుకానున్నారు. స్టేజీ మీద స్వామీజీలు మాత్రమే కూర్చుంటారు. ఏర్పాట్లను వీహెచ్‌పీ అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, కన్వీనర్ తనికెళ్ల సత్య రవికుమార్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే గ్యాలరీలను నిర్మించి కుర్చీలు వేశారు.

3 లక్షల మందిపైనే సభకొస్తారు

» వీహెచ్‌పీ అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు



హైందవ శంఖారావం బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, క్షేత్ర సంఘటన కార్యదర్శి సత్యం

'హిందూ ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వాల చేతుల నుంచి దేవాలయాలను విముక్తి చేయించేందుకే ఈనెల 5న హైందవ శంఖారావం నిర్వహిస్తున్నాం. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేస్తాం. దీనికి రాష్ట్రం నుంచి అంకురార్పణ చేస్తున్నాం.' అని విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు తెలిపారు. హైందవ శంఖారావానికి 3,500 బస్సులు, 7 రైళ్లు, 20వేల బైకులపై రాష్ట్ర నలుమూల నుంచి 3లక్షలకు పైగా హిందూ కుటుంబీకులు వస్తారని చెప్పారు. కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో జరగనున్న హైందవ శంఖారావం పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. బహిరంగ సభకు వచ్చే వారందరికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని గంగరాజు తెలిపారు. హిందువులంతా సంఘటితంగా పోరాడేందుకు ఈ సభకు వస్తున్నారని, రాజకీయాలతో సంబంధం లేదని క్షేత్ర సంఘటన కార్యదర్శి సత్యం పేర్కొన్నారు. వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, రాష్ట్ర కోశాధికారి దుర్గాప్రసాద్ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	109, 117, 128
చికెన్ విత్ స్కిన్	212
చికెన్ స్కిన్‌లెస్	222
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 535	

కొండాలమ్మకు రూ.22.16 లక్షల ఆదాయం

గుడ్లవల్లేరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ దేవస్థానంలో హుండీల కానుకలను శుక్రవారం లెక్కించారు. 57 రోజులకు రూ.22.16 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. హుండీ లెక్కింపు తనిఖీ అధికారి, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ అధికారులు, గుడ్లవల్లేరు పోలీసుల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగిందని కొండలరావు తెలిపారు.




గుడివాడలో నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నేతలు


గురువిందగుంటలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


బొడ్డపాడు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించిన సర్పంచ్ శివశంకర్

బాలికా విద్యకు సావిత్రిబాయి పూలే కృషి

జయంతి సందర్భంగా పలువురు ఘన నివాళి

గుడివాడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : భారతదేశ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే 194వ జయంతి శుక్రవారం నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని పూలే దంపతుల కాంస్య విగ్రహాలకు బీసీ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిటీ సభ్యులు బోయిన సోమశేఖర్, డా.బండారు శ్యాంకుమార్, కలువగుంట శ్రీనివాసరావు, టి.వి రమణకుమార్, పోతురాజు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఏకేటీపీ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి సమరం, నాయకులు ప్రేమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజేశ్వరరావు, మండల కార్యదర్శి నాగేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో..

కూచిపూడి: సావిత్రిబాయి పూలే జయంతిని మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలతోపాటు పెదపూడి యూపీ పాఠశాలలో నిర్వహించారు. బాలికా విద్యను ప్రోత్సహించి, మహిళల హక్కుల కోసం పోరాటాలు చేసిన గొప్ప మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే అని వక్తలు పేర్కొన్నారు. పెదపూడిలో మహిళా ఉపాధ్యాయులకు మెమొంటోలు అందించి సత్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎం.రవీంద్రబాబు, ఎం.రమేష్‌బాబు, శివకుమార్, హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, కె.ఆర్.మంజుల, సిహెచ్.జగదాంబ, డాక్టర్ ఎల్.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి మండలంలో..

బాలికా విద్యకు కృషి చేసిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని ఉపాధ్యాయురాలు బుంగ వనజ తెలిపారు. గురువిందగుంట ఎంపీపీ పాఠశాలలో సావిత్రి భాయి పూలేజయంతి నిర్వహించారు. తొలుత ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మెడపల్లి గోపాలరావు, దూగా రాజ్ కుమార్, బుంగ వనజ, ఏ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో..

సావిత్రిబాయి పూలేని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని చదువుల్లో ఎదగాలని సర్పంచ్ మూడే శివశంకర్ అన్నారు. బొడ్డపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్టీఆర్ ఘంటసాల కళా పీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ సహకారంతో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. టీచర్లను శాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు జయరాజు, బాపట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో..

బాలికల విద్య కోస కృషి చేసిన సావిత్రిబాయి పూలే అని వక్తలు పేర్కొన్నారు. ఆమె జయంతిని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీచర్లను ఘనంగా సత్కరించారు. స్పాన్సర్‌గా కోలా రాధాకృష్ణ నాయుడు వ్యవహరించారు. క్లబ్ అధ్యక్షురాలు శశికళ, లయన్స్ మాజీ జిల్లా గవర్నర్ వై.పి.సి ప్రసాద్, చాపరాల రాజేశ్వరరావు, చాపరాల బాలాజీ, సూరపనేని పరంధా మయ్య, కోలా రాధాకృష్ణ నాయుడు, ఎంఈవోలు జగన్మోహనరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా అయ్యప్పస్వామి పూజ

పమిడిముక్కల జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరపురంలో శుక్రవారం చిగురుపాటి శ్రీకృష్ణ బ్రహ్మానందరావు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ అంత్యంత వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు పండు, శివ భక్తిశ్రద్ధలతో పడిపూజ జరిపించారు. 300 మంది దీక్షాపరులు పాల్గొన్నారు. బ్రహ్మానందరావు కుటుంబ సభ్యులు, లయన్స్ క్లబ్ సెక్రటరీ గంగాధరరావు, కోశాధికారి జగదీశ్, గీతామందిరం మహిళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

6వ వర్ధంతి



కీ॥శే॥ శ్రీమతి దావులూరి వాణి గారు
జననం: 25-05-1957 మరణం: 04-01-2019
మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం...
అనురాగానికి చిరునామా మీ హృదయం..
మీరు వేసిన ప్రతి అడుగు మాకు, మీ శిష్యులకు ఆదర్శం..
నడిచిన ప్రతిదారి సదాశయం... చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం...
మమ్ము వీడి నేటికి 6 సం.లు.
మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భర్త : ప్రొఫెసర్ దావులూరి సురేంద్రబాబు M.Sc.
కుమారుడు - కోడలు : దావులూరి కళ్యాణ్ USA - సుష్మ USA
కుమార్తె - అల్లుడు : వల్లభనేని అనూష USA - శ్రీకాంత్ USA
మనుమరాలు : వల్లభనేని అవ్య మరియు కుటుంబ సభ్యులు


కాలనీలో ధర్నా చేస్తున్న టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు

ఎమ్మెల్యే వెనిగండ్ల.. హామీ నిలబెట్టుకోవాలి

గుడివాడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : టిడ్కో లబ్ధిదారులను రుణవిముక్తులను చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిలబెట్టుకోవాలని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ డిమాండ్ చేసింది. మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. కమిటీ కార్యదర్శి బసవ అరుణ మాట్లాడుతూ టిడ్కో గృహాలకు బ్యాంకర్ల నుంచి బెదిరింపులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బ్లాక్‌లవారీగా కమిటీలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు అద్దాల లక్ష్మీ, వై.సత్యవతి, గోపాలకృష్ణ, డేలా లక్ష్మీ, గోకవరపు సత్యవతి, షేక్ రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.


డీఈవో రామారావు, డీవైఈవో పద్మారాణి నుంచి బహుమతి అందుకుంటున్న మౌనిష్

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో మౌనిష్ ప్రతిభ

పమిడిముక్కల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో పమిడిముక్కల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థి వి.వి.మౌనిష్ ద్వితీయస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. గుడివాడలో జరిగిన సైన్స్‌ఫెయిర్‌లో మౌనిష్ తయారు చేసిన స్మార్ట్ పేడీ షెల్టర్‌కు ద్వితీయ బహుమతి లభించింది. డీఈవో రామారావు, డీవైఈవో పద్మారాణి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జాకీర్‌అహ్మద్ తదితరులు మౌనిష్‌కు బహుమతులు అందజేశారు. గైడ్ టీచర్ సురేశ్‌కుమార్‌తోపాటు మౌనిష్‌ను మండల సైన్స్ ఆఫీసర్ సీహెచ్ రవి కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లాస్థాయి టుబాకో ఫ్రీ ఇన్స్టిట్యూట్ ఆఫీసర్, ఆర్పీగా బాధ్యతలు నిర్వహించడం విశేషం.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్

గుడివాడ రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను గుడివాడ రోటరీ క్లబ్ పంపిణీ చేసింది. మోటూరు, గంగాధరపురం, చౌటుపల్లి, పర్నాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఎంఈవో బి.బాలాజీ, రోటరీక్లబ్ అధ్యక్షులు టి.ఎన్.రాజశేఖర్, కె.వెంకటేశ్వరరావు, టి.కిరణ్ బాబు, ఎ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎం.రమణమూర్తి, ఏ.మహదేవ దేశాయ్, ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, బి.ఎస్.నాగేశ్వరరావు, ఆర్.రాజా, ఎన్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

కూచిపూడి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధికి విద్యాకమిటీలు, ఉపాధ్యాయులు సంయుక్తంగా కృషి చేయాలని కూచిపూడి ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కూనపరెడ్డి లక్ష్మీకళ పేర్కొన్నారు. విద్యాకమిటీ సమావేశంలో బాలల హక్కులు, పరిరక్షణ, కమిటీ సమావేశాలు నిర్వహణ, విధివిధానాలు, పాఠశాలల అభివృద్ధి, మెరుగైన విద్యాప్రమాణాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

నందివాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా కళింగ సాధికార కమిటీ అధ్యక్షుడు సింగవరపు ప్రభాకర్‌రావు లక్ష్మీనరసింహాపురం గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంద న్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుడివాడలోని భూసమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కోరారు. మంగళగిరిలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన జోన్ టూ రెవెన్యూ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గుడివాడలోని అనాధీన, ఇతర భూసమస్యలను మంత్రి అనగాని దృష్టికి తీసుకువెళ్లారు. నందివాడ మండలంలో సర్వే సబ్ డివిజన్ సక్రమంగా నిర్వహించలేదని, దీంతో భూక్రయవిక్రయాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. భీమేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు చేసి, ఆక్రమణదారుల ఆధీనంలో ఉన్న భూములను తిరిగి దేవదాయ శాఖ స్వాధీనంలోకి తీసుకురావాలని కోరారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలు


మంత్రి అనగానికి వివరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించాలని మంత్రి అనగానికి విజ్ఞప్తి చేశారు. గుడివాడ నియోజకవర్గంలోని భూసమస్యలను పరిష్కరించేందుకు మంత్రి అనగాని సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెనిగండ్ల తెలిపారు.

వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే వర్ల

పామర్రు : పేదలకు ఇళ్ల స్థలాల కొనుగోలు విషయంలె వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా కోరారు. మంగళగిరిలో మంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్వహించిన జోనల్ స్థాయి రెవెన్యూ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 22ఏ జాబితాలో చేర్చిన భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన భూముల విషయంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూములు కొనుగోలు, అమ్మకాల విషయంలోనపి పూర్వదస్తావేజులు పూర్తిగా పరిశీలన చేయాల్సిన అవశ్యకతపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. నియోజకవర్గంలోని పెదపారుపూడి,పమిడిముక్కల,తోట్లవల్లూరు మండలాల్లో 22ఏ భూముల విషయంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలను వివరించారు.

రైతుల భూముల్లో ఇసుక మాఫియా సర్వే

తోట్లవల్లూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఇసుక మాఫియా దౌర్జన్యంగా తమ పొలాల్లో సర్వే చేసి హద్దులు వేశారని రొయ్యూరుకు చెందిన రైతు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి సత్యనారాయణ తెలిపారు. సీతారెడ్డి అనేవ్యక్తి శుక్రవారం పది మంది వ్యక్తులను పెద్ద ఏటిపాయకు తీసుకొచ్చి తమ పొలాల్లో నుంచి ఇసుక తవ్వకాలకు సర్వే చేసి పంట పొలాల్లో హద్దులు వేశారని చెప్పారు. తాను మొక్కజొన్న విత్తనాలు నాటానని, మరోరైతు గంగిశెట్టి నాంచారయ్య మినుము తోట ఉందని, ఇంకా మరో ఇద్దరి రైతుల పొలాల సర్వే చేసి హద్దులు వేశారన్నారు. తమ పొలాల్లో నుండి దారి వేసి పక్కనే ఇసుక తవ్వకాలు జరిపితే పంట పొలాలు వరదలకు కోతకు గురవుతాయని సత్యనారాయణ చెప్పారు. ఈ సర్వే వల్ల సాగులో ఉన్న 50 సెంట్ల భూమిని కోల్పోతామన్నారు. ఇసుక మాఫియా ఇలా బరితెగించటం దారుణమన్నారు. అధికారులు జోక్యం చేసుకుని ఇసుక మాఫియా ప్రైవేటు సర్వేని అడ్డుకుని తమ పొంట పొలాలను కాపాడాలని ఆయన కోరారు. తహసీల్దార్ ఎం కుసుమకుమారిని వివరణ కోరగా ఆ సర్వేతో తమకు సంబంధం లేదని, తామెవ్వరిని పంపలేదన్నారు.


తమ పొలంలో పాతిన సర్వే జెండాలను చూపుతున్న రైతులు సత్యనారాయణ, నాంచారయ్య

వైసీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

గుడివాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : తనపై వ్యక్తిగత దూషణలకు దిగి, తన రెండో కాలును కూడా తీసివేస్తానని బెదిరింపులకు పాల్పడిన వైసీపీ నాయకుడు అట్లూరి నానాజీ చర్య తీసుకోవాలని కోరుతూ దివ్యాంగుడు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు శుక్రవారం సీఐ కొండపల్లి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023లో నానాజీ తాను దివ్యాంగుడినని తెలిసి వ్యక్తిగతదూషణతోపాటు, సోషల్ మీడియా ద్వారా బెదిరించారన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గుడివాడ రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ కామేపల్లి తులసీబాబు అన్నారు. నియోజకవర్గంలోని 300 మంది దివ్యాంగులకు కేంద్రం మంజూరు చేసిన ఉపకరణాలను గుడివాడ మార్కెట్ యార్డు ప్రాంగణంలో వాసే మురళీతో కలిసి పంపిణీ చేశారు. నాయకులు పంద్రాజు సాంబయ్య, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి :ఎస్‌టీవో

పామర్రు,జనవరి3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పెన్షన్ పొందేవారు తమ పెన్షన్ కొనసాగించుకునేందుకు లైఫ్ సర్టిఫికేట్లను స్వీకరిస్తున్నట్లు పామర్రు సబ్‌ట్రెజరీ అధికారి శోభన్ తెలిపారు. ఫిబ్రవరి28 వరకూ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను అన్‌లైన్‌లేదా ఆఫ్‌లైన్ విధానంలో దాఖలు చేసుకోవచ్చునన్నారు.

బీజేపీని బలోపేతం చేస్తాం

జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ

గుడివాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయడానికి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు తెలిపారు. ఎన్‌జీవోస్ హోంలో ఎన్నికల అధికారి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ నూతన కమిటీల ఎన్నికలు నిర్వహించారు. పట్టణ కమిటీని రెండు విభాగాలుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వన్‌టౌన్ అధ్యక్షుడిగా కె.కె.డి.ప్రసాద్, టూటౌన్ అధ్యక్షుడిగా మాచర్ల రామకృష్ణ (ఆర్.కె), రూరల్‌అధ్యక్షుడిగా బి.ఆర్.మాణిక్యప్రసాద్, నందివాడ మండల అధ్యక్షుడిగా వాసుపల్లి రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉప్పాల రాము, అంగడాల సతీష్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు శలంకాయల లీలాకుమారి, నియోజకవర్గ కన్వీనర్ దావులూరి సురేంద్ర బాబు, యర్రపోతు అర్జున్ పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ ఏఎస్సైకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నేడు

గుడివాడ రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గుడివాడకు చెందిన కర్రా శ్రీరామకృష్ణ అరుణాచల్ ప్రదేశ్‌లో సీఆర్పీఎస్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ క్యాంప్ కార్యాలయంలో గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన భౌతికకాయాన్ని బంటుమిల్లి రోడ్డు ఎన్జీవో కాలనీకి శనివారం తీసుకురానున్నారు. కర్రా శ్రీరామకృష్ణ పార్థివ దేహానికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుపనున్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి దైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

CHANGE OF NAME

» I T.LAKSHMI (old Nmae) W/o Tellakula Gopala Krishna Murthy Resident of D.No. 11-45-131, Tavvavari Street, Old Sivalayam, Sivalayam Street, One Town, Vijayawada, NTR Dt., AP. Hence I have changed my name to TELLAKULA VENKATA UDAYA LAKSHMI (new name) here after my name is known as **TELLAKULA VENKATA UDAYA LAKSHMI.**
AJB- 225686

WANTED

» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగుల ఎవ్వరైనా మాకు రోజు 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర సెల్ : **9848356777, 9347090425**
AJB-225607

» గుడివాడ, హనుమాన్‌జంక్షన్ పరిసర ప్రాంతల ప్రముఖ ఫ్యాక్టరీ నందు సెక్యూరిటీ ఆఫీసరు (so), సూపర్ వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్సు అర్జంటుగా కావలెను. స్కాట్లాండ్ సెక్యూరిటీ సర్వీసెస్ సెల్: **98667 12666**
AJN:228102

TO-LET

» ఊర్మిళానగర్ 100 Ft మెయిన్ రోడ్డు బ్రహ్మంగారి గుడి దగ్గర గోడౌన్ అద్దెకు కలదు. విశాలమైన పార్కింగ్. సంప్ర సెల్:**99483 54748, 70939 39716**
AJB- 225606

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	109, 117, 128
చికెన్ విత్ స్కిన్	212
చికెన్ స్కిన్‌లెస్	222

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.535

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు వివేకానంద జీవన సాఫల్య పురస్కారం

అవనిగడ్డ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డ ఎమ్మెల్యే, నవ్యాంధ్ర తొలి ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం-2025కు ఎంపికయ్యారు. ఈనెల 23న అనపర్తిలో శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షుడే స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం.దుర్గా ప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోనున్నారు.



స్టార్ స్కూల్ విద్యార్థుల కాలభైరవుని నృత్య ప్రదర్శన



యోగాసనం ప్రదర్శిస్తున్న విద్యార్థిని



మిమిక్రీ ప్రదర్శిస్తున్న జాన్‌రాజు



బంగారు బందరు అంశంపై చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న 10,500 మంది విద్యార్థులు

ప్రతిభకు దర్పణం..యువకెరటం

మచిలీపట్నం టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే యువకెరటాలు-2025 కార్యక్రమం తొలిరోజు యువత ప్రతిభకు దర్పణం పట్టింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, కళానైపుణ్యాలను వెలికితీసేందుకు యువ కెరటాలు కార్యక్రమం దోహదపడింది. బంగారు బందరు అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు మంచి స్పందన లభించింది. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 10,500 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం విశేషం. విద్యార్థులు మచిలీపట్నం నగరం ఎలా ఉండాలో ఊహించి తమ భావాలను బొమ్మల్లో పొందుపరిచారు. ఈ అంశం ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు చేసుకోనుంది. ఈ ఈవెంట్‌ను కొల్లు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ ప్రారంభించారు. ఎంటీవో దుర్గాప్రసాద్ ఈవెంట్ మేనేజర్‌గా వ్యవహరించారు. గజల్ శ్రీనివాస్ పాడిన గజల్స్ ప్రేక్షకులను యువతను ఉర్రూతలూగించాయి. దేశభక్తి ప్రపూరితమైన ప్రదర్శనలతో పాటు జానపద నృత్య ప్రదర్శనలు, కూచిపూడి నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. తైక్వాండో టీమ్ బ్రాండ్ అంబాసిడర్ శివం త్యాగి, ఎన్ఆర్ఐ రాజశేఖర్, ఎన్ఆర్ఐ రామకృష్ణ తమ సందేశాలతో ఆలోచింప చేశారు. కూచిపూడి నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేశాయి. వెంట్రిలాక్విజం కళాకారుడు జాన్ రాజు మిమిక్రీతో ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులను, కళాకారులను మంత్రి రవీంద్ర, ఆయన సతీమణి నీలిమ, కుమారుడు పునీత్, ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు సత్కరించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఆర్కే విద్యా సంస్థల అధినేత, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకులు కొమరగిరి చంద్రశేఖర్, మెప్మా పీడీ సాయిబాబు, డీఆర్వో చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం డీన్ ఎంవి బసవేశ్వరరావు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ పాల్గొన్నారు.





గజల్ శ్రీనివాస్, ఒలింపిక్ తైక్వాండో చాంపియన్ పెట్రిసియా, త్యాగిలను సత్కరిస్తున్న కొల్లు పునీత్



ఎన్ఆర్ఐ రామకృష్ణను సత్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



స్వామివారి సన్నిధిలో జేడీ శ్రీధర్‌రెడ్డి తదితరులు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో జేడీ

మోపిదేవి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్.శ్రీధర్‌రెడ్డి మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో ఆయనను సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, హాస్టల్ వార్డెన్లు కె.లంకేశ్వరరావు, ఎస్.సురేష్ ఉన్నారు.



ఆర్టీసీ కార్గో సేవల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అవనిగడ్డ డిపో మేనేజరు హనుమంతరావు

చల్లపల్లి బస్టాండ్‌లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

చల్లపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ డిపో మేనేజర్ కె.హనుమంతరావు కోరారు. చల్లపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో, కొరియర్ సేవల కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. డీఎం మాట్లాడుతూ, తక్కువ చార్జీకే నాణ్యమైన, వేగవంతమైన సేవలు ఆర్టీసీ కార్గో, కొరియర్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్ పి.శ్రీధర్, ఏడీసీ బి.వెంకటేశ్వరరావు, కార్గో సెంటర్ నిర్వాహకులు షేక్ ఎజాజ్ అహ్మద్, మోర్ల శివ, పెనుమూడి శ్రీనివాసరావు, హరిప్రసాద్ పాల్గొన్నారు.



అంతర్గత రహదారుల అభివృద్ధి

కోడూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : అంతర్గత రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మర్రె గంగయ్య అన్నారు. కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక జనసేన నేతలతో కలసి ఆయన పరిశీలించారు. కొండవీటి సునీత, కోట రాంబాబు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, ముద్దినేని చంద్రరావు, గుడిసేవ సూర్యనారాయణ, సిద్ధినేని అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల గోడ కూలి కార్మికుడికి తీవ్ర గాయాలు

మచిలీపట్నం టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం మెడికల్ కళాశాలలో భవన నిర్మాణ పనులు చేస్తుండగా గోడ కూలడంతో భవన నిర్మాణ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. చత్తీస్‌ఘడ్‌కు చెందిన రాజేంద్రకుమార్ (33) తాపీ పని చేస్తుండగా, గోడ పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి పంపారు.



తరకటూరులోని తాగునీటి పథకాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో కన్నమనాయుడు

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

గూడూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జడ్పీ సీఈవో కన్నమనాయుడు తెలిపారు. తరకటూరులోని తాగునీటి పథకాన్ని ఆయన పరిశీలించారు. సీఈవో కన్నమనాయుడు మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలతో వాటర్ స్కీమ్ పరిశీలిస్తున్నామన్నారు. మరమ్మతులు, ఇతర అవసరాలు గుర్తించి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పని చేయని ఫిల్టర్‌బెడ్‌లకు రూ.60 లక్షలు మంజూరయ్యాయని, టెండర్ కూడా పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ డి.డి. నటరాజ్, జెఈ నాగరాజు, ఇన్‌ఛార్జి ఎండివో బి. రాజేశ్వరి, తరకటూరు ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు, సర్పంచ్‌లు చిన్నం వెంకటరమణ, ఆత్మూరి వెంకటరమణ, ఐనాల శ్రీనివాస్, లంకా సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



బొగ్గవరపు శ్రీనివాసరావుకు నియామక పత్రం అందిస్తున్న నాగసాయి శ్రీనివాస్

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బొగ్గవరపు

చల్లపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బొగ్గవరపు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. శ్రీఆర్య వైశ్య సంఘ భవనంలో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు సన్నిధి నాగసాయి శ్రీనివాస్, జిల్లా యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు వేముల కృష్ణ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన బొగ్గవరపు శ్రీనివాసరావుకు జిల్లా అధ్యక్షుడు నియామకపత్రం అందజేశారు. ఉపాధ్యక్షులుగా అన్నవరపు పాండురంగారావు, చెన్నగిరి శ్రీనివాసరావు, గోళ్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భృగుమళ్ల దుర్గాప్రసాదరావు, సహాయ కార్యదర్శులుగా కొమ్మూరి శ్రీనివాసరావు, కోడూరు పూర్ణచంద్రరావు, చుండూరి సాంబమూర్తి, కోశాధికారిగా వరదా హరిగోపాల్, ప్రత్యేక ఆహ్వానితులుగా కొల్లిపర సాంబశివరావు, కొల్లిపర నాగపోతురాజు, గౌరవ సలహాదారులుగా జూపూడి సాయి, కొల్లిపర సురేంద్ర, వాసవి సేవా కార్యకర్తలు కొమ్మూరి శ్రీనివాసరావులతోపాటు మరో 11మంది సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని అతిథులు, ఆర్యవైశ్య సంఘ పెద్దలు అభినందించారు.

బంటుమిల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా కిరణ్‌గుప్తా



బంటుమిల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడిగా జల్లూరి కిరణ్‌గుప్తా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మల్లేశ్వరం గ్రామానికి చందిన జల్లూరి కిరణ్ గుప్తాను కార్యకర్తలు, నాయకులు ఎన్నుకున్నారు. రిటర్నింగ్ అధికారి దాసరి శ్రీనివాసరావు నియామకపు పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గ పరిశీలకులు తుంగల మురళీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రామాంజనేయులు, నియోజకవర్గ కో కన్వీనర్ మాగంటి గం గరాజు, బండ్రెడ్డి రామాంజనేయులు, మురాల వెంకటేశ్వరరావు, పుప్పాల ఏసు ప్రభుకుమార్, చిట్టిమోదు నాగేశ్వరగౌడ్, ఏకుల మహేష్, కంతేటి కృష్ణాం జనేయ, మద్దిబాల నరసింహారావు, పలువురు ప్రముఖులు, రాజకీయ పక్ష నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వేంకటేశ్వరస్వామికి వెన్న అలంకారం



చల్లపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గరుడ ఆంజనేయ సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని శుక్రవారం వెన్నతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం ధన్వంతరాచార్యులు స్వామి వారికి విశేష పూజలు చేసి, ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో స్వామి వారికి 108 దీపాలతో అలంకరణ, విశేష పూజలు జరిపారు.

సావిత్రిబాయి పూలేకు నేతల నివాళి

నాగాయలంక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించిన సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని నాగాంజనేయులు అన్నారు. నాగాయలంక బోస్ బొమ్మ సెంటర్‌లోసావిత్రి బాయి పూలే 194వ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. **అవనిగడ్డ** : సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. గాంధీక్షేత్రంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. **కోడూరు**: స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే అందరికీ ఆదర్శమని బీసీ సంఘం నాయకులు అద్దంకి పాండురంగారావు అన్నారు. గొల్లపాలెం సెంటర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **చల్లపల్లి** : సీఆర్ వికాసకేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, సీపీఐ నేత అడ్డాడ ప్రసాద్‌బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధారావత్తు చంద్రశేఖర్ కుటుంబానికి ఎస్టీ కమిషన్ సభ్యుడు పరామర్శ

మచిలీపట్నం టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : పోలీసు సెలక్షన్ పరుగుపందెంలో అస్వస్థతకు గురై మృతి చెందిన ధారావత్తు చంద్రశేఖర్ భౌతికకాయాన్ని శుక్రవారం ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వి. సోమశంకరనాయక్ సందర్శించారు. రూ. 50 వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏఎస్పీ నాయుడు, ఆర్డీవో కె. స్వాతి, తహసీల్దార్ మధుసూదనరావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ధూర్జటి, గిరిజన ప్రజా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు భుక్యా సమీర్‌నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఇస్లావత్ హనుమంతు నాయక్, బి. వాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన 6వ తేదీకి వాయిదా

పెడన, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : పైడమ్మ దేవస్థానం ఆవరణలో ఈనెల 5వ తేదీన నిర్వహించాల్సిన అన్నసమారాధన కార్యక్రమాన్ని 6వ తేదీకి వాయిదా వేసినట్లు దేవస్థానం ఈవో టి.వి.వి. మోహనరావు తెలిపారు. ఈనెల 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావం సభ జరగనున్నందున ఈ మార్పు జరిగిందన్నారు. అన్నసమారాధన కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

మహిళా ఎంఎల్‌హెచ్‌పీని వేధించిన వెంకట్‌పై కేసు

గూడూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల గూడూరు పఠాన్‌పేట సబ్‌సెంటర్ లోని మహిళా ఎంఎల్‌హెచ్‌పీను వేధించిన నిందితుడు బి.వెంకట్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.ఎస్.వి.సత్యానారాయణ తెలిపారు.

కేసును దర్యాప్తు చేసి నిందితుడు వెంకట్‌కు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

పెడన రూరల్, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ అన్నారు.

మండలంలో ఇప్పటి వరకు 7462 మందిని సభ్యులుగా నమోదు చేశామన్నారు.

కొంకేపూడిలో అధికంగా 1212 మంది సభ్యత్వ తీసుకున్నారన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి గ్రూప్ ఇన్సురెన్స్ ఉంటుందన్నారు.

మోపిదేవి మండల సమావేశం నేడు

మోపిదేవి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జె.స్వర్ణభారతి తెలిపారు. ఎంపీపీ రావి దుర్గావాణి అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సమావేశపు హాలులో జరిగే సమావేశానికి పాలకవర్గసభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాల్సిందిగా కోరారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

CHANGE OF NAME

» I T.LAKSHMI (old Nmae) W/o Tellakula Gopala Krishna Murthy Resident of D.No. 11-45-131, Tavvavari Street, Old Sivalayam, Sivalayam Street, One Town, Vijayawada, NTR Dt., AP. Hence I have changed my name to TELLAKULA VENKATA UDAYA LAKSHMI (new name) here after my name is known as **TELLAKULA VENKATA UDAYA LAKSHMI.**

AJB- 225686

WANTED

» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగుల ఎవరైనా మాకు రోజు 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర సెల్ : **9848356777, 9347090425**

AJB-225607

» గుడివాడ, హనుమాన్‌జంక్షన్ పరిసర ప్రాంతల ప్రముఖ ఫ్యాక్టరీ నందు సెక్యురిటీ ఆఫీసరు (so). సూపర్ వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్సు అర్జంటుగా కావలెను. స్కాట్లాండ్ సెక్యూరిటీ సర్వీసెస్ సెల్: **98667 12666**

AJN:228102

TO-LET

» ఊర్మిళానగర్ 100 Ft మెయిన్ రోడ్డు బ్రహ్మంగారి గుడి దగ్గర గోడౌన్ అద్దెకు కలదు. విశాలమైన పార్కింగ్. సంప్ర: సెల్:**99483 54748, 70939 39716**

AJB- 225606

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234